ప్రజాశక్తి

మంగళవారం 27 ఆగస్టు 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ల ఎన్నికకు చర్యలు

ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలిసి కోరతామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నందిగామలోని ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య కార్యాలయానికి సోమవారం ఎంపి శివనాథ్‌తోపాటు టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వచ్చారు. ఈసందర్భంగా టిడిపి నేతృత్వంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం ఎంపి శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక త్వరగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా పట్టణాల్లో అభివద్ధి జరగాలంటే కౌన్సిల్లో జరిగిన తీర్మానాలు ఆమోదం పొందాల్సి ఉందన్నారు. ఈరెండు మున్సిపాలిటీల్లోని సమస్యలు, ఇబ్బందులు ఎన్నికల అధికారుల దష్టికి తీసుకువెళ్లి త్వరలో చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ మొదలు పెట్టించాలని కోరతామన్నారు. ఎన్నిక ప్రక్రియ మొదలు కాగానే అభ్యర్థుల ప్రకటన జరగుతుందని స్పష్టం చేశారు. సంస్థాగతంగా టిడిపి చాలా బలంగా ఉందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మాత్రమే నాయకులు, కార్యకర్తలు నడుచుకుంటారన్నారు. తమ పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలమన్నారు. కష్టపడిన నాయకులు, కార్యకర్తలు పదవులు ఆశించటంలో తప్పులేదన్నారు. సమర్ధత, సామర్థ్యం ఉన్న నాయకులకే పార్టీ అవకాశమిస్తుందన్నారు. క్రమశిక్షణ గల నాయకులు, కార్యకర్తలు పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తారని చెప్పారు. నందిగామలో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనారోగ్యం కారణంగా విశాంత్రిలో ఉన్న ఎంఎల్‌ఎ సౌమ్య కోలుకోగానే ఆ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను (మిగతా 2లో)

దయనీయ స్థితిలో తండాలు

- కిడ్నీవ్యాధితో పిట్టల్లా రాలిపోతున్న గిరిజనులు
- పది రోజుల్లోనే ఐదుగురు మృతి
- ఈఏడాదిలో 65కిపైగా మరణాలు
- పదేళ్లలో సుమారు 500 మంది
- బాధితులు సుమారు వెయ్యి మంది


ప్రజాశక్తి - విజయవాడ : కిడ్నీ వ్యాధులతో ఎన్‌టిఆర్ జిల్లాలోని గిరిజన తండాల్లో అత్యంత దయనీయ పరిస్థితి నెలకొంది. కిడ్నీ వ్యాధి ముదిరి కనీసంగా డయాలసిస్ చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక, ఆర్థిక పరిస్థితి ఉన్నా డయాలసిస్‌కు భయపడి దానిని చేయించుకోలేక అనేక మంది తనువు చాలిస్తున్నారు. వ్యాధి ముదిరి తండాల్లో అనేక మంది చిన్న వయస్సులోనే తనువు చాలిస్తున్నారు. దీంతో అనేక కుటుంబాలు దిక్కూమొక్కు లేకుండా పోతున్నాయి. ముఖ్యంగా ఏ కొండూరు మండలంలోని గిరిజన తండాల్లో ఈ దుస్థితి దర్శనమిస్తోంది. మనిషి ప్రాణం నిలబెట్టాల్సిన నీరు కాస్త ...గరళమై ఆ నీరే చివరకు ప్రాణాలు తీస్తోంది. ఏ రోజు ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందోనని ఆయా గ్రామాల ప్రజలు భీతిల్లిపోతున్నారు. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఏ కొండూరు మండలం మంత్రియ తండాకు చెందిన బర్మావత్ కృష్ణారావు (32) కిడ్నీ వ్యాధితో మరణించాడు. ఆయనకు ఇద్దరు పిల్లలు. అతి పేద కుటుంబం. ఇంటి పెద్ద చనిపోవడం, చిన్న పిల్లలు కావడంతో ఆ కుటుంబం దిక్కూమొక్కు లేకుండా పోయింది. అలాగే శనివారం రాత్రి గంపలగూడెం మండలం అనుములంక గ్రామానికి చెందిన గొల్లమందల కృష్ణ (62) కిడ్నీ వ్యాధితోనే మరణించాడు. ఈనెల 17న ఏ కొండూరు మండలం చైతన్యనగర్ తండాకు చెందిన బాణావతు పగిడెమ్మ డయాలసిస్ పేషెంట్ మరణించగా, 18వ తేదీన మరో డయాలసిస్ (మిగతా 2లో)



సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఇటీవల ఎ.కొండూరులో ధర్నా నిర్వహిస్తున్న వివిధ తండావాసులు

నేడు కలెక్టర్‌ను కలవనున్న సిపిఎం నేతలు

కిడ్నీ వ్యాధి సమస్యలపై ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజనను మంగళవారం సిపిఎం జిల్లా నేతలు కలవనున్నారు. జిల్లాలో కిడ్నీ వ్యాధి మరణాల గురించి ఆమె దృష్టికి తీసుకెళ్లనున్నారు.





ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విజయవాడలో జరిగిన వేడుకల్లో పూజలు చేస్తున్న మంత్రి కెపి.సారథి (పక్కన); మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపి బాలశౌరి



మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న సిపి రాజశేఖరబాబు వార్త మెయిన్‌లో

గంజాయి కేసుల్లో 11 మంది అరెస్టు

సైబర్ సిటిజన్ యాప్‌పై విస్తృత ప్రచారం

ఎన్‌టిఆర్ జిల్లా సిపి ఎస్.వి.రాజశేఖరబాబు పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : సైబర్ సిటిజన్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు పిలుపునిచ్చారు. ప్రతి పట్టణం, గ్రామంలో, ప్రతి పాఠశాల, కళాశాలల్లో, ప్రతి ఇంట్లో అందరికీ ఈ యాప్ గురించి వివరించి సైబర్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దాలన్నారు. వారిని వివిధ మోసాల నుంచి తమను తాము రక్షించుకునేలా తయారు చేయాలని కోరారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా, సైబర్ సిటిజన్ యాప్‌పై అవగాహన అనే వినూత్న కార్యక్రమాన్ని సోమవారం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ హాల్‌లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుతున్న క్రమంలో నేరాలు అరికట్టడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి దేశంలో ఎక్కడ లేని విధంగా 200 మంది సైబర్ కమాండోలను, 2 వేల మంది సైబర్ సోల్జర్లను తీర్చి దిద్ది వారి ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడానికి సైబర్ సిటిజెన్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. పలు రక రకాల మోసాలను అమర్చి అవి ఏ రకంగా జరుగుతాయో తెలియజేసే విధానాన్ని, ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో ఈ యాప్ ను రూపొందించినట్లు తెలిపారు. 16 రకాల నేరాలను యాప్‌లో పొందుపరచినట్లు తెలిపారు. దీనిపై వచ్చే మూడు నెలల కాలంలో సుమారు 2 లక్షల మందికి అవగాహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫేక్ షేర్ మార్కెటింగ్ ట్రేడింగ్ యాప్, లోన్ యాప్, హనీ ట్రాప్, ఆధార్ యనేబుల్డ్ పేమెంట్ సిస్టం, ఆన్లైన్ షాపింగ్,డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సెక్స్ టార్షన్ మోసాల గురించి సైబర్ సిటిజెన్ యాప్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరైన వారికి సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ సేఫ్టీ రోడ్ సేఫ్టీ, ఉమెన్ సేఫ్టీకి (మిగతా 2లో)



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపి ఎస్.వి.రాజశేఖర బాబు

సిపిఎం నాయకులు, కెవిపిఎస్ సెంట్రల్ సిటీ కార్యదర్శి

ప్రసన్నరావు మృతి

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం విజయవాడ ఒకటో డివిజన్ కార్యదర్శి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సెంట్రల్ సిటీ కార్యదర్శి గుడిసేవ ప్రసన్నరావు (51) సోమవారం ఉదయం మృతిచెందారు. ఆయన గత కొంతకాలంగా హదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు తీవ్రంగా గుండెపోటు రావడంతో సోమవారం మరణించారు. సిపిఎం ఒకటవ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శిగా ఆయన సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పార్టీ ఇచ్చిన ప్రజాశక్తి పెంపుదల క్యాంపెయిన్లలో పాల్గొన్నారు.



ప్రసన్న భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, అంద్ర మాల్యద్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.క్రాంతి కుమార్, జి.నటరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్. శ్రీనివాస్, ఎం.కుటుంబరావు, జి.అరుణ, సిపిఎం నాయకులు షేక్ షకీల తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం ఉదయం 10 గంటలకు గుణదల ఆర్‌సిఎం చర్చి ఆవరణలోని లూర్దునగర్ శ్మశానవాటికలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



'రాగూర్'కు కుర్చీలు, రీడింగ్ బల్లలు బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ : బందర్ రోడ్‌లోని రాగూర్ స్మారక గ్రంథాలయానికి సోమవారం రోటరీ క్లబ్ బెజవాడ స్టార్స్ వారు కుర్చీలు, రీడింగ్ బల్లలను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియన్ యం. వెంకటేశ్వర్ రావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న రోటరీ క్లబ్ తరపున గ్రంథాలయానికి కుర్చీలు, బల్లలు అందించటం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ రొటేరియన్ కే.నాగరాజు, చిరంజీవి, వెంకటరమణ, రొటేరియన్ చిన్నం రామకృష్ణ, కళ్యాణ చక్రవర్తి, కే పార్థసారథి, వెంకటేశ్వర్లు, కోనేరు మధు, రొటేరియన్ డాక్టర్ రవి కుమార్, కుర్చీలు సహాయం చేసిన సూరిబాబు, మహంతి వాసుదేవరావుతోపాటు గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.







అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి సారథి ఆకాంక్ష

ప్రజాశక్తి - విజయవాడ : శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సోమవారం దుర్గాపురం అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద శ్రీకృష్ణ మందిరంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో పాటు పశుపక్ష్యాదులు ఆనందంగా ఉండాలని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. అలాగే త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ శాఖ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇస్కాన్ ఆధ్వర్యాన నగరంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణలంకలోని ఇస్కాన్ టెంపుల్‌లో జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉట్టి ఉత్సవ్ పోటీల్లో విజేతలకు ఎంపి బహుమతులు అందించారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సిపి పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వచ్చే దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు పరిశీలన జరిపారు. వినాయకుడి గుడి, దుర్గగుడి, కృష్ణానది ఘాట్లను, క్యూలైన్ల ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిసిపిలు గౌతమిశాలి, టి.హరికృష్ణ, ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు, దేవస్థాన ఇఒ రామారావు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ డ్రైన్లపై ప్రత్యేక దృష్టి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ నుంచి రాజరాజేశ్వరి పేట మీదుగా బుడమేరు కాలువకు ప్రవహించే ప్రధాన అవుట్‌ఫాల్ డ్రైన్‌ను విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం రాజా రాజేశ్వరి పేటలో పరిశీలించారు ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.

10వ తరగతి మార్కుల లిస్టు పోయినది

నేను మద్దాల లక్ష్మి దుర్గా ప్రత్యూష, తండ్రి : మద్దాల సత్యనారాయణ, నివాసం : డోర్ నెం. 24-11/3-8, వెలక వారి వీధి, బావాజీపేట 4వ లైన్, సత్యనారాయణ పురం, విజయవాడ. గాంధీనగర్ ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద నా 10వ తరగతి మార్కుల జాబితా **(రోల్ నెం.1612108101)** ఫోటోస్టాట్ తీయించుకొని వస్తుండగా, 10వ తరగతి మార్కుల లిస్టు గల బ్యాగ్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెం. 7702612731కి ఫోన్ చేసి తెలియపర్చగలరు.

దావా సమను
మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. No.29/2023

Between:-
గొట్టిపాటి రాధాకృష్ణ .....వాది
మరియు
పల్లపు సీతమ్మ and 3 other .... ప్రతివాదులు
To
2వ ప్రతివాది : పల్లపు కోటేశ్వరరావు S/o లేట్ చెన్నకేశవులు, డోర్ నెం.4-145, చిల్లకల్లు గ్రామం, జగ్గయ్యపేట మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా
మరియు
4వ ప్రతివాది : పల్లపు సాయి S/o కోటేశ్వరరావు, డోర్ నెం.4-145, చిల్లకల్లు గ్రామం, జగ్గయ్యపేట మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాదులపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో 2వ ప్రతివాది మరియు 4వ ప్రతివాది అయిన మీరు మీ హాజరు నిమిత్తం ది.30-08-2024 ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు కాని, మీ న్యాయవాది ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"
జగ్గయ్యపేట,
తేది.24-08-2024

శ్యామల నరసింహా రెడ్డి,
రావూరి వీర లక్ష్మీనారాయణ,
న్యాయవాదులు,
జగ్గయ్యపేట-521175
సెల్ నెం : 9848146477, 9848326243

మొదటిపేజీ తరువాయి

దయనీయ స్థితిలో తండాలు

పేషెంట్ ఎ.కొండూరు మండలం చీమలపాడు తండావాసి జరబన దుర్గ మరణించింది. కొద్దిరోజుల క్రితం గంపలగూడెం మండలం అనుమల్లంక గ్రామంలో ఒకే రోజు ఇద్దరు చనిపోయారు. ఈ ఏడాది జిల్లాలో 65 మందికిపైగా కిడ్నీ రోగులు అధికారికంగా మరణించగా, అనధికారికంగా మరికొంత మంది మరణించారని గిరిజన తండాల ప్రజలు చెబుతున్నారు. ఈవ్యాధిన బారిన పడి ఇప్పటి వరకు ఎన్‌టిఆర్ జిల్లాలో సుమారు 500 మందికిపైగా మృత్యువాత పడగా, మరో వెయ్యి మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ జీవచ్ఛవాల్లా జీవనం సాగించాల్సి వస్తోందని ఇటీవల సిపిఎం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఈ సర్వేలో అనేక ఆందోళన, ఆశ్చర్యకరమైన విషయాలు గిరిజన తండాల్లో వెలుగు చూశాయి. కిడ్నీ బాధిత మరణాలు ఈ ప్రాంతంలో రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అనేక గిరిజన తండాలు/గ్రామాల్లో ప్రతి ఇంట్లో బాధితులున్నారు. తిరువూరు, మైలవరం నియోజకవర్గాల పరిధిలో సుమారు 50 గిరిజన తండాలు/ గ్రామాలకు పైగా భూగర్భజలం (బోర్ వాటర్) విషతుల్యమైంది. ఈ నీటిలో సిలికాన్, ఫ్లోరిన్‌శాతం ఎక్కువగా ఉంది. ఈ నీటిని తాగుతున్న వారిలో క్రియాటిన్ శాతం అత్యధికంగా నమోదవుతోంది. సాధారణంగా క్రియాటిన్ శాతం పురుషుల్లో 1.3 స్థాయి (ఎంజి), మహిళల్లో 1.1 స్థాయిలో (ఎంజి) ఉండవచ్చు. దీని వల్ల ఎటువంటి ప్రమాదం ఉండదు. కానీ గిరిజన తండాల్లో బోర్ వాటర్‌లో సిలికాన్, ఫ్లోరిన్ శాతం 12-13 శాతం వరకూ ఉండటంతో వాటి ప్రభావం ఆనీటిని తాగుతున్న వారి కిడ్నీలపై పడుతోంది. కిడ్నీలు దెబ్బతిని పూర్తిగా అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇటువంటి దయనీయ పరిస్థితి గత 15-20 ఏళ్ల నుంచి గిరిజన తండాల్లో ఉంది. గతంలో బావుల్లో నీరు తాగిన సమయంలో కిడ్నీలపై అంతగా ప్రభావం చూపలేదని, కానీ భూగర్భజలంలో ఎప్పుడైతే సిలికాన్, ఫ్లోరైడ్ శాతం పెరిగిపోయిందో అప్పటి నుంచి నీరు విషతుల్యమై కిడ్నీ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. గ్రామాలకు గ్రామాలే ఆ వ్యాధి బారిన పడుతున్నాయి. తిరువూరు, మైలవరం నియోజకవర్గాలతోపాటు ఇతర నియోజకవర్గాల్లో కూడా కిడ్నీ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంది. జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలోని ఏ కొండూరు, గంపలగూడెం, విసన్నపేట, తిరువూరు నాలుగు మండలాలు, అలాగే మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లో కిడ్నీ బాధిత ప్రజలు ఎక్కువగా ఉన్నారు. మరీ ముఖ్యంగా తిరువూరు నియోజకవర్గంలోని సుమారు 20 గ్రామాలు/తండాల పైగా కిడ్నీ వ్యాధి పెరిగిపోతోంది. ఏ కొండూరు మండలంలోని మాన్సింగ్ తండా, చీమలపాడు పెదతండా, లక్ష్మీపురం తండా, రామచంద్రాపురం తండా, కుమ్మరకొండ తండా, గొల్లమందల తండ, రేపూడి తండా, కొమరికుంట తండా, కొడూరు, మంత్రియాతండా తదితర తండాల్లో గిరిజనులు కిడ్నీ వ్యాధికి బలిఅవుతున్నారు. విజృంభిస్తున్న ఈ వ్యాధి కారణంగా తండాల్లో ఒక తరం గిరిజన ప్రజలు చనిపోయారని, ఈ నాటి తరం యువతీ యువకులకు కూడా సోకి కబళిస్తోందని గిరిజన తండాల ప్రజలు వాపోతున్నారు.

లక్షలు వ్యయం చేసినా...

కిడ్నీ వ్యాధి బారిన పడిన వారు లక్షలు వెచ్చిస్తున్నా దాని నుండి బయటపడడంలేదు. ఉన్న కొద్ది పాటి భూమిని కూడా అయిన కాడికి తెగనమ్మి జబ్బు నయం చేసుకుందామన్నా...ఉన్న భూమిపోయి, డబ్బులు ఖర్చు అవుతున్నా ఫలితం ఉండడంలేదు. సరైన అత్యాధునిక వైద్యం, పౌష్టికాహారం, ఆదరించే వారు లేక గిరిజన గ్రామాలు మృత్యుకుహరాల్లోకి నెట్టబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ పేషెంట్లకు రూ.4 వేలు ఇస్తూ చేతులు దులుపుకుంటుంది. కానీ వారానికి రెండు మూడు సార్లు డయాలసిస్ చేయించాలంటేనే విజయవాడ లాంటి నగరాల్లో కనీసంగా రూ.10 వేలు ఖర్చవుతోంది. ఈ లెక్కన నెలకు రూ.40 వేలు, ఏడాదికి సుమారు రూ.5 లక్షల వరకు ఒక్కో పేషెంట్ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఐదారు సంవత్సరాలు, ఆపైన పది సంవత్సరాల పాటు ఇదే రీతిలో ఖర్చు చేయడానికి సరైన ఆర్థిక స్తోమత లేక కొందరు, కులీనాలీ చేసుకుంటున్న అనేక కుటుంబాలకు కనీసంగా కుటుంబం గడవటమే కష్టంగా ఉంటున్న తరుణంలో లక్షలు వెచ్చించి లేక వ్యాధి ముదిరి తనువు చాలిస్తున్నారు. ఈ వ్యాధి సోకి, వ్యాధి ముదిరితే దెబ్బతిన్న కిడ్నీ ప్రభావం మనిషిని పూర్తిగా నీరసింప చేసి, కళ్లు, కాళ్లు, గుండె, ఇతర అవయవాలు పని చేయనీయకుండా అలాగే జీవచ్ఛవంలా మంచానికే పరిమితం కావాల్సి వస్తోందని, కనీసంగా రెండు అడుగులు కూడా వేసే పరిస్థితి ఉండటం లేదని బాధిత ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక పేషెంట్ కోసం మరొకరు పనులు మానుకొని సహాయంగా ఉండిపోవాల్సి వస్తోంది. ప్రతి గిరిజన తండాల్లో ఇటువంటి దైయనీయ పరిస్థితి సర్వసాధారణమైంది.

బాధ్యతారాహిత్యంగా ప్రభుత్వ వైఖరి

కిడ్నీవ్యాధితో గిరిజన తండాల్లో ఏళ్ల తరబడి మరణ మృదంగం మోగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతాల ప్రజలను ఓటు బ్యాంక్‌కు వాడుకోవడం తప్ప వారి ఆరోగ్యాల గురించి కనీసంగా పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతాలకు కూతవేటు దూరంలో ఉన్న కృష్ణాజలాలను పైపుల ద్వారా తరలించి, ఎక్కడికక్కడ ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు నింపి, కుళాయిల ద్వారా ఇంటింటికీ సరఫరా చేసేందుకు చేపట్టిన మంచినీటి పథకాలు మధ్యలోనే నిలిచిపోయాయి. తమను గెలిపిస్తే రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం తప్ప ఆ తర్వాత విస్మరించడం పాలకులకు పరిపాటిగా మారింది. ఇప్పటికైనా గిరిజన తండాల్లో మరణాల నివారణకు కృష్ణాజలాలను తరలించి, ప్రతి ఇంటికి సరఫరా చేసి, కిడ్నీ వ్యాధి నుంచి కాపాడాలని సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

నందిగామ, కొండపల్లి

మున్సిపల్ చైర్మన్ల ఎన్నికకు చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

2027లో జాతీయ క్రీడలు

రాష్ట్ర ప్రభుత్వానికి క్రీడాభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని ఎంపి కేశినేని శివనాథ్ పాత్రికేయులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అందుకే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో జాతీయ క్రీడలు జరగలేదో ఆ రాష్ట్రంలో నిర్వహించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. రాష్ట్రానికి 2027లో గానీ, 2028లో గానీ జాతీయ క్రీడలు నిర్వహించే బాధ్యతను తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా వారికి శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. అలాగే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లోని అసోసియేషన్స్, క్లబ్స్‌ను ఒకతాటిపైకి తీసుకువచ్చి ఏకగ్రీవంగా ఒకే ప్యానెల్ నామినేషన్లు దాఖలు చేస్తుందన్నారు. అందరూ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 8న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారన్నారు. మీడియా సమావేశంలో టిడిపి కంచికచర్ల మండల అధ్యక్షులు కోగంటి బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, నందిగామ రూరల్ అధ్యక్షుడు వీరంకి వీరస్వామి, చందర్లపాడు మండల అధ్యక్షులు మేకల సుధాకర్, సీనియర్ నాయకులు కోట వీరబాబు, కాసర్ల లక్ష్మీనారాయణ, తోట నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సిటిజన్ యాప్‌పై విస్తృత ప్రచారం

సంబంధించిన వీడియో పోటీల్లోని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి కృషి చేసిన డిసిపి గౌతమిశాలి, సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు ఇన్స్పెక్టర్లు గుణరామ్, పి.శ్రీనును సిపి అభినందించారు. ఎబిటిఎస్ ఉదయరాణి, టి.హరికృష్ణ, చక్రవర్తి, మహేశ్వరరాజు, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు మూర్తి, రంభ, ధర్మరాజు, దుర్గామహేశ్వరరావు, 200 మంది సైబర్ కమాండోలు, 2 వేల సైబర్ సోల్జర్లు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్... గుంటూరు జిల్లా, సత్తెనపల్లి, నాగార్జున నగర్, డోరు నెం.5-7-1/3చే కాపురస్తులు చింతలపాటి రాఘవరావు గారి కుమారుడు చింతలపాటి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్వరరావు గారి సంజాయిషీ పొంది, యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు చింతలపాటి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్వరరావు గారు వారి తాలూకు స్థిరాస్తి--పల్నాడు జిల్లా, అమరావతి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, అమరావతి మండలం, అమరావతి గ్రామంలోని సర్వే నెం.201లు దాఖలా య.1-42సెం భూమికి ఖాతా నెం. 35గా రెవిన్యూ రికార్డులలో నమోదు చేయించుకొని, పట్టాదార్ పాస్ పుస్తకములు పొందియున్నారు. సదరు భూమికి సంబంధించిన పట్టాదార్ పాసుపుస్తకములు తీసుకొని ది.08-08-2024వ తేదీన విజయవాడలోని దేవినగర్ లో నివాసముంటున్న వారి బంధువులింటికి సదరు స్థిరాస్తి లావాదేవీల విషయమై వెళ్ళి, అక్కడినుండి జిరాక్స్ తీయుంచుటకు గాంధీనగర్ సెంటర్ వద్దకు వెళ్ళి చూసుకొనగా సదరు పాస్ పుస్తకములు ఉన్న కవరు పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు పాసుపుస్తకములను ఉపయోగించి ఎవరైనా ఎట్టి అన్యాక్రాంతములు చేసినను అవి విమియు చెల్లవనియూ మరియు సదరు పాసుపుస్తకములు ఉపయోగించి ఎవరైనా ఏదైనా లావాదేవీలు జరిపినచో అట్టివారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని ఈ ప్రకటన మూలంగా తెలియచేయడమైనది. సదరు పాసుపుస్తకములు దొరికిన వారు క్రింది చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీనుండి 07 రోజులలోపుల తెలియపరచగలరు.

చిరునామా:
వి.బి. బాపయ్య, న్యాయవాది.
డోర్ నెం.26-6-6,పాపయ్యవీధి, గాంధీనగర్,
విజయవాడ-520003, ఫోన్ : 9603075838

NOTICE

I, KOMMARAJU NAGA MALLESWARI W/o. K SESHAGIRI RAO represented by her GPA Agent Kommaraju Sudheer, residence of D.No: 9-14, Church Road, Roy Nagar, Ganna varam, Krishna District do hereby solemnly affirms as follows:

It is stated that I have purchased a flat situate at D.No: 20-6-29, Flat No. TF-3A, Third Floor, Sri Sai Enclave, Ramalinge swarapeta, Vijayawada, NTR District from Makina Venkata Geetha Madhavi W/o. M Vasudeva Rao and registered the same infavour of me vide Doc. No: 2883/2020 dated:26-06-2020, since then it is in my possession and enjoying the same with full rights without any disputes till the day.

It is further stated that on 14-08-2024, when I am going to take Photostat Copies at Gannavaram Center, there I found that my original Link document of the above said document vide doc no. 2386/2009, dated: 02-07-2009, was misplaced. And I searched for the same there and around, but in vain.

That When I went to file the complaint before the authorities concerned, Ganna varam police station, Vijayawada, and they asked me an affidavit, He nce this affidavit.

That I never mortgaged, misused etc., the same.

Hence I request the authorities concerned Gannavaram police station, please issue me the certificate for applying the duplicate in the interest of justice.

I confirm and declare that what all stated above are true to the best of my knowledge and belief and I shall be fully responsible if the above are found to be false at any point of time, action taken by the authorities concerned.

MEDASANI VENKATESWARARAO,
LAYAR, TADIGADAPA.
CELL.8125399929.

బిర్యానీకి డబ్బులు ఇవ్వలేదని

అన్నను హతమార్చిన తమ్ముడు

ప్రజాశక్తి, భవానీపురం : రొయ్యల బిర్యానీకి డబ్బులు ఇవ్వలేదని అన్నను తమ్ముడు హతమార్చిన ఘటన భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. దీనిపై భవానీపురం పోలీసులు సోమవారం చేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గొల్లపూడి సాయిపురం కాలనీలో గాలి తమ్మయ్య కుటుంబం నివాసం ఉంటున్నాడు. ఈయనకు ముగ్గురు కుమారులు. అందులో పెద్ద కుమారుడు గాలి రాము, రెండవ కుమారుడు గాలి సూర్ రెడ్డి, మూడో కుమారుడు లక్ష్మారెడ్డి. ముగ్గురు కుమారులకు వివాహాలు అయ్యాయి. వీరు ముగ్గురు కూలీ పనులు చేస్తూ ఎవరికి వారు జీవనం సాగిస్తున్నారు. అయితే గత రాత్రి గాలి లక్ష్మారెడ్డి అనే అతను తన పెద్ద అన్నయ్య అయిన గాలి రాము ఇంటి వద్దకు వెళ్లి నా భార్య రొయ్యల బిర్యానీ తీసుకురమ్మన్నదని, నీవు డబ్బులు ఇవ్వమని అన్నయ్యను అడిగాడు. అన్నయ్య గాలి రాము (30) నా దగ్గర డబ్బులు లేవు అని చెప్పాడు. తమ్ముడు లక్ష్మారెడ్డి నీవు పెద్దవాడివి ఎందుకు డబ్బులు ఇవ్వవని గట్టిగా అన్నయ్యను అడిగాడు. అన్నయ్య డబ్బులు లేవు అని చెప్పడంతో తమ్ముడు లక్ష్మారెడ్డి డబ్బులు నేను అడిగితే ఇవ్వవా అని అన్నయ్యను బలంగా గట్టిగా అరుస్తూ అన్నయ్యని చెక్కతో కొట్టగా అన్నయ్య రాము కిందపడి చనిపోయాడు. విషయం తెలుసుకున్న రాము భార్య తమ్ముడు సూరిరెడ్డి వెళ్లి రాముని చూడగా లక్ష్మణ్ రెడ్డి కొట్టిన దెబ్బలకు చనిపోయాడు. సమాచారం అందుకున్న భవానీపురం పోలీస్ స్టేషన్ సిఐ కె. ఉమామహేశ్వరరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార గృహంపై పోలీసులు దాడి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బందరు చాకిరేవు పాలెంలో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు. వృద్ధాప్యం వలన పనిచేయలేక బలరాంపేటకు చెందిన మహిళలకు డబ్బు ఆశ చూపించి వ్యభిచారం చేయిస్తు జీవనం కొనసాగిస్తున్న సొంటి నాంచారమ్మ ఇంటిపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. కాకర్లమూడి గ్రామానికి చెందిన పరసా ఉదయ్ కిరణ్ ,ఉయ్యూరు శివరామకష్ణయ్య అనే ఇద్దరు విటులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆర్ పేట సి ఐ ,కె .ఏసుబాబు తెలిపారు. సోమవారం స్టేషన్ లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో సిఐ మాట్లాడుతూ గతంలో సొంటి నాంచారమ్మ వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నందుకు చిలకలపూడి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేశారని తెలిపారు. పోలీసులు వ్యభిచార గహ నిర్వాహ కురాలు వద్ద నుండి వెయ్యి రూపాయల స్వాధీనం చేసుకున్నా మన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో, మహిళా ఎస్ఐ మాణిక్యమ్మకు అందిన రహస్య సమాచారం మేరకు వ్యభిచార గృహంపై దాడి చేశామన్నారు.

పూర్ణానందరావు మృతికి నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మాజీ ఎంపీపీ సింగం రాజేశ్వరి భర్త సింగం పూర్ణా నందరావు మృతి చెందారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో రాజేశ్వరి భర్త ఆదివారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సోమవారం ఉదయం పూర్ణానందరావు భౌతికాయాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, టిడిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బచ్చు వెంకట్ నాథ్ పూర్ణానంద రావుకి మామ. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మిక్కిలినేని మధు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లోయర్ పుల్లేరు కాలువలో స్నానం చేస్తుండగా ఆదివారం ఉదయం గల్లంతైన బాలుడి మృతదేహం సోమవారం ఉదయం లభ్యమయి ంది. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు శివారు నీలకంఠేశ్వరపురం గ్రామానికి చెందిన కోలా జోషి (అభి) (17) ఆదివారం ఉదయం సమీపంలోని లోయర్ పుల్లేరు కాలువలో స్నేహితులతో కలసి స్నానం చేస్తుం డగా జోషి ఒక్కసారిగా గల్లంతయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గుడ్లవల్లేరు ఎస్సై జి. సత్యనారాయణ పోలీస్ సిబ్బంది, రెవి న్యూ, ఎపి ఫైర్, ఎస్ డి ఆర్ ఎఫ్ బందాలు లోయర్ పుల్లేరు కాలువ ద్వారా క్యాంబెల్, బంటు మిల్లి కాలువలలో విస్తత గాలింపు చర్యలు 24 గంటల పాటు నిర్వహించగా ప్రమాదానికి గురైన సంఘటన స్థలానికి సమీపంలో జోషి మతదేహాన్ని అధికారులు గుర్తించారు. ఎస్సై, విఆర్ఓ ప్రకాష్ పంచినామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు విషాదానికి గురయ్యారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని నిడమానూరు - ఉప్పులూరు రైల్వే స్టేషన్ల మధ్యలో ఆదివారం రాత్రి రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్.ఐ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. అతనికి సుమారు 20 సంవత్సరాలు ఉంటాయన్నారు. నిడమానురు - ఉప్పులూరు రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ దాటు చుండగా విజయవాడ నుండి నరసాపురం వెళ్ళు 17281 రైలు బండి ఢీకొన్నట్లు తెలిపారు. గాయాలతో ఉన్న వ్యక్తిని 108 వాహనంలో విజయవాడ ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యం చేయిం చుకుంటుడగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 944062 7570కు సమా చారం తెలియజేయాలన్నారు.



మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-గంపలగూడెం: ఎ.కొండూరు మండల తహసీల్దార్ బి.ఆశయ్యపై చర్యలు చేపట్టాలని మండల టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. తిరువూరు శాసనసభ్యులు కె.శ్రీనివాస్‌పై తహసిల్దార్ నిరాధార ఆరోపణలు చేసినట్లు చెప్పారు. ఇటీవల టౌన్ పరిధిలో తలెత్తిన ఒక అనుమతి లేని భావన నిర్మాణ వివాదంలో భాగంగా, 50 లక్షలు నేరుగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు తీసుకున్నట్లు ఆశయ్య అన్నారని, మండల పార్టీ తెలిపింది. ఈ విషయమై శాసనసభ్యులు కొలికపూడి లెటర్ హెడ్ పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సజనాకు తనపై ఆరోపణలు చేసిన తహసిల్దార్ పై చర్యలు చేపట్టాలని లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు వివరించింది. ఈ విషయమై రోజులు గడిచిన శాసనసభ్యుని ఫిర్యాదుకు కలెక్టర్ స్పందించకపోవడంతో మండల పార్టీ రంగంలోకి దిగింది. ఆశయ్య గంపలగూడెంలో విధులు నిర్వహించిన సమయంలో చేసిన ఘనకార్యాలు అందరికీ తెలుసునని వివరించింది. అటువంటి నేపథ్యం కలిగిన ఆశయపై చర్యలు చేపట్టకపోవడం ఏంటని పార్టీ ప్రశ్నించింది. గడిచిన మూడు నెలల కాలంగా పార్టీ రహితంగా, విశేష సేవలు అందిస్తున్న కులికపూడిపైఅశయ్య ఆరోపణలు చేయడం తగదన్నారు.వెంటనే కలెక్టర్ స్పందించి, చర్యలు చేపట్టాలని మండల పార్టీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించింది. అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు డివి కష్ణారావు, బూరుగు నారాయణ, కాజా రవికుమార్, దంతాల బుచ్చి రామయ్య, కోట వెంక టేశ్వరరావు, గల్లా సంగయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-నందిగామ: మాతృభాష ఆవశ్యకత అత్యంత కీలకమని నందిగామ కెవిఆర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ టి.కోటేశ్వరావు పేర్కొన్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా, చైతన్య దీపిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాష, సంస్కృతిని ప్రోత్సహించేందుకు "తెలుగు భాషా సాంస్కృతిక సారథి-2024' కార్యక్రమం ఆదివారం సాయంత్రం నందిగామ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ఆవరణలో చిక్కుళ్ళ రాఘవ మాస్టర్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో కె.వి.ఆర్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ తుర్లపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ మాతృభాషలో విద్య అనేది నాణ్యమైన విద్యాభ్యాసానికి కీలక అంశమన్నారు. మాతృభాషలో విద్యాభ్యాసం విద్యార్థుల మెరుగైన జ్ఞాన పరమైన పురోగతికి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందన్నారు. కానీ, నేటి సమాజంలో విద్య, ఉద్యోగ, వైజ్ఞానిక అవసరాల కారణంగా మన మాత భాష అయిన తెలుగు భాష ప్రాముఖ్యత తగ్గుతూ వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితులలో, తెలుగుభాషను కాపాడుకోవడం, దాని ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజెప్పటం అత్యంత అవసరమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల తెలుగు భాషకు సంబంధించిన పోటీలలో నందిగామ పట్టణంలోని పన్నెండు పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పద్య మంజరి (తెలుగు పద్య గేయం) అను పోటీలో జడ్పిహెచ్,



మాట్లాడుతున్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ టి.కోటేశ్వరావు

అనాసాగరం విద్యార్థిని సోని ప్రియ మొదటి స్థానంలో, కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని ఎం.హారిక రెండవ స్థానంలో నిలిచారు. వాక్పథ విన్యాసం (వక్తత్వం) పోటీలో శ్రీ విద్య ఉన్నత పాఠశాల విద్యార్థిని కె. ప్రశాంతి మొదటి స్థానం, ఎవిఆర్పిఎం లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థిని ఎస్. కె.షఫియా రెండవ స్థానం సాధించారు. వ్యాస రచనా-1 పోటీలలో అపోలో ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థిని సి. హెచ్. కావేరి మొదటి స్థానం, జడ్పిహెచ్, నందిగామ విద్యార్థిని వై. మేఘన రెండవ స్థానం సాధించారు. వ్యాస రచనా -2 అను పోటీలో కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని ఎన్. శ్రీ లాస్య మొదటి స్థానంలో, నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్ విద్యార్థిని డి. అపర్ణ రెండవ స్థానంలో నిలిచారు. తెలుగు ప్రశ్నాకేళి (క్విజ్) అను పోటీలో డాన్ బోస్కో హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానం, శ్రీ విద్య ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం సాధించారు.



19 మంది జూదరుల అరెస్టు

- రూ.1,31,020 నగదు స్వాధీనం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై మెరుపుదాడి నిర్వహించి 19 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1,31,020 నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పమిడిముక్కల సిఐ చిట్టిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మద్రివాడ గ్రామంలోని ఒక గహంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు మెరుపు దాడి చేసి 19 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పమిడిముక్కల సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు, పేకాట, కోడిపందాలు, ఇతర జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్, అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలోని ఎంపిపి స్కూల్‌లో చదువుతున్న ఒక బాలికపై అదే స్కూలుకు చెందిన ఉపాధ్యాయుడు మండవ వెంకట శ్రీనివాస్ అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ తెలిపారు. బాలికను వేధించిన ఘటనకు సంబం ధించి విద్యాశాఖాధికారులకు సమాచారం అందించగా ఉపాధ్యా యుడిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఉపాధ్యాయులు మండవ వెంకట శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మహిళలు, చిన్న పిల్లలపై ఎవరైనా ఎంతటి వారైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై కేసులు నమోదు చేసి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

నగదు మోసాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఫేక్ ఫోన్ పే పేరుతో మోసానికి పాల్పడు తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు అవనిగడ్డ సీఐ యువకుమార్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు మండలం కృష్ణాపురంలో ఉన్న ఆదిత్య పెట్రోల్ బంకు వద్దకు ఇటీవల గుంటూరుకు చెందిన మేకల మోషే, జయపురం గ్రామానికి చెందిన నలుగురు మైనర్లు పలుమార్లు వచ్చి ఫేక్ ఫోన్ పే ద్వారా నగదు పంపినట్లు మోసం చేసి రూ. 4800 కాల్ చేసినట్లు తెలిపారు. దీనిపై బంకు యజమాని కోడూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుతో అవనిగడ్డ డిఎస్పి పి మురళీధర్ పర్యవేక్షణలో తాను కోడూరు ఎస్సై శిరీష కేసు దర్యాప్తు చేసి ఫేక్ ఫోన్ పే ద్వారా మోసం చేసిన ఐదుగురిని సోమవారం కోడూరు మండలం ఉల్లిపాలెం తెలుగు తల్లి విగ్రహం వద్ద గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి ఫేక్ ఫోన్ పే మోసానికి వినియోగించిన నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వీరులపాడు: జయంతి గ్రామంలో సోమవారం ఉదయం అప్పులు బాధ తాళలేక షేక్ బాజీ మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ట్రాక్టర్ మెకానిక్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉపాధి తగ్గడంతో కుటుంబ పోషణ కోసం కొంత అప్పులు చేశాడు. అప్పులు తీర్చే దారి లేక తమ ఇంటికి వెనక భాగంలో స్లాబ్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

భోజనం కోసం అలమటిస్తున్న రోగులు

● బిల్లులు రాలేదని సరఫరా నిలిపివేసిన కాంట్రాక్టర్ ● మైలవరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు తిప్పలు

ప్రజాశక్తి-మైలవరం: రెక్కాడితే కానీ డొక్కాడని బ్రతుకులు వారివి. ఏదైనా సుస్తీచేస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లే స్తోమత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఉంటారు.ఇలా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన రోగులకు ఉదయం టిఫిన్ తో పాటు రెండు పూటలా భోజనం అందించాల్సి ఉంది. రోగులకు భోజనం పెట్టాల్సిన కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదని చేతులెత్తియడంతో రోగులు అలో లక్ష్మణ అంటూ అన్నానికి అలమటిస్తున్నారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రభుత్వాసుపత్రిలో(సామాజిక ఆరోగ్య కేంద్ర భవనం,)సోమవారం వెలుగులు చూసింది.మైలవరం ప్రభుత్వాసుపత్రికి మైలవరం మండలం తో పాటు, రెడ్డిగూడెం, ఏ కొండూరు, జి కొండూరు మండలాలకు చెందిన పలువురు రోగులు వైద్యం కోసం వస్తూ ఉంటారు. రోగాన్ని బట్టి రెండు మూడు రోజులు వరకు ఆసుపత్రిలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇలాంటి రోగులకు ప్రభుత్వమే ఉదయం టిఫిన్ తో పాటు భోజనం కూడా అందజేస్తుంది. మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు 20 నుంచి 30 మంది వరకు రోగులు ఆసుపత్రిలోనే ఉంటారు. భోజనాన్ని రోగులకు అందించటంపై ప్రభుత్వం టెండర్ విధానాన్ని అవలంబించింది . రెండేళ్ల క్రితం శ్రీను సత్యాని పేరుతో విజయవాడకు చెందిన కాంట్రాక్టర్ ఈ టెండర్ను దక్కించుకున్నారు. ఒక్కొక్క గర్భిణీ స్త్రీకి రూ 100, ఆరోగ్యశ్రీ పేషెంట్ కు రూ 100, జనరల్ రోగులకు రు 80 రూపాయలు చొప్పున ఎంతమంది ఉంటే



అంతమందికి సదరు కాంట్రాక్టర్ భోజనం సప్లై చేయాల్సి ఉంది. అయితే సదరు కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదు అని నెపంతో గత రెండు రోజులుగా మైలవరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు భోజనాన్ని సరఫరా నిలిపివేయడంతో ఆ రోగులు అన్నానికి అలమటిస్తూ ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారే కావటంతో వారి వద్ద డబ్బులు కూడా అంతంత మాత్రమే. అదిగాక మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి నుండి హెూటల్ కెళ్ళి భోజనం తెచ్చుకోవాలంటే కిలోమీటర్ పైగానే ఉంది. రాను బోను ఆటో చార్జీలు కలుపుకొని 150 రూపాయలు ఒక పూటకు ఖర్చు అవుతుందని రోగులు చెబుతున్నారు అన్నం అన్నం అని అడిగిన ఎవరూ పట్టించుకోలేదు దగ్గర ఉన్నవాళ్లు ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటారు దూరం నుండి వచ్చినవాళ్ళ పరిస్థితి ఏమిటని రోగుల బంధువులు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు రాలేదని నెపంతో భోజనం సరఫరా నిలిపివేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరలా జరక్కుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

భోజనం సక్రమంగా పెట్టడం లేదు

నాగేశ్వరమ్మ, వెల్వడం, రోగి బంధువు



ఐదు రోజుల నుంచి మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉంటున్నాము. చాలీసాలని భోజనం పెడుతున్నారు. రోగికి ఏమి సరిపోతుంది. రెండు రోజుల నుంచి భోజనం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. ప్రభుత్వాసుపత్రిలో వసతులు కూడా సక్రమంగా లేవు.

భోజనం సరఫరా నిలిపివేశారు

డాక్టర్ జయప్రకాష్, మైలవరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్



సదరు కాంట్రాక్టర్ భోజన సరఫరాను సడన్గా నిలిపివేశారు. బిల్లులు ఈ నెలాఖరికి వస్తాయని చెప్పినా వినలేదు. నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. గ్యాస్ బండ అయిపోయిందని గ్యాస్ బండ కొనడానికి కూడా డబ్బులు లేవని చెబుతున్నారు. సడన్గా ఆహార సరఫరా నిలిపిస్తే రోగులు ఎలా అని చెప్పిన కాంట్రాక్టర్ వినటం లేదు. ప్రస్తుతం రోగులకు భోజనం సరఫరా చేశాం.



మార్కెట్లోకి పారిజాత్ 'ఇంప్లిసిట్' విడుదల

విజయవాడ: రైతుజన క్షేమమే ధ్యేయంగా ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన పారిజాత్ ఇండస్ట్రీస్ నూతన ఉత్పాదన 'ఇంప్లిసిట్' కీటకనాశిని మార్కెట్లోకి విడుదల చేశారు. స్థానిక హోటల్ వి రాయల్ పార్క్‌లో ఫోర్ట్ పోలియో మేనేజర్ ఉమెన్ ఉమేస్, సౌత్ మార్కెటింగ్ హెడ్ మధుసూదనరావు, బిజినెస్ యూనిట్ లీడర్ రమణారెడ్డి, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ భార్గవ్ రీజనల్ హెడ్ శ్రీకాంత్ తదితరులు పురుగుల మందును విడుదల చేశారు. ఈ సందర్భంగా సౌత్ మార్కెటింగ్ హెడ్ మధుసూదనరావు మాట్లాడుతూ అన్ని రకాల క్రిమిసంహారక మందులతో పాటు మొక్కలకు పోషకాలు అందించే ఉత్పత్తుల పారిజాత్ పోర్ట్ ఫోలియోను ప్రత్యేకంగా పేర్కొన్నారు. బిజినెస్ యూనిట్ లీడ్ రమణారెడ్డి మాట్లాడుతూ 'ఇంప్లిసిట్' కీటక నాశిని శ్రేణిలో అద్భుతమైన క్రిమిసంహారిణి మందు అని తెలిపారు. మిరప పంటలో తామర పురుగు, లద్దె పురుగు, నల్లి ప్రభావం ఎక్కువగా ఉందని దాని నివారణలో 'ఇంప్లిసిట్' అత్యంత సమర్థవతంగా పనిచేస్తూ దీర్ఘకాలం పాటు పంటలపై వీటిని నియంత్రించడమే కాకుండా పంటకు పూర్తి కాలం సంరక్షణ ఇస్తుందని తెలిపారు. కంపెనీ మార్కెటింగ్ సిబ్బంది స్థానికంగా పండించే పంటల సంరక్షణకు లభ్యమవుతున్న వివిధ రకాల తమ ఇతర ఉత్పాదనలను సమగ్రంగా వివరిస్తూ వాటి వినియోగంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించవలసిన నియమాలను తెలిపారు.

నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 'అన్ని దానాలలోకెల్లా నేత్రదానం మహోన్నతమైందని, ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని, తనతో పాటు తన కుటుంబ సభ్యులందరం కూడా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకు నేత్రదాన ప్రతిజ్ఞ చేస్తున్నాం' అని విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. నాస్తికకేంద్రంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని ప్రారంభించి మాట్లాడుతూ, నేత్రదానం గురించి జనంలో అర్థంలేని అపోహలు, మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని విడనాడి నేత్రదానానికి ముందుకొచ్చి మరణించిన వారి నేత్రాలను బుగ్గిపాలు కాకుండా, మట్టిపాలు చేయకుండా అంధులకి చూపుని ప్రసాదించేలా కషి చేయాలన్నారు. నేత్రదానం మనిషిలోని మానవత్వాన్ని తెలియచేస్తుందన్నారు. అంధత్వంలో ఉన్నవానికి చూపు వస్తే జీవితమే ఎంతో ఫలవంతంగా మారిపోతుందని అన్నారు. ప్రసంగానికి ముందుగా నేత్రదానంపై స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ప్రారంభ సభకు వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి.కీర్తి అధ్యక్షత వహించారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సమరం ఇప్పటివరకు స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ ద్వారా గత 29సంవత్సరాలుగా అంధుల జీవితాలలో ఎలా వెలుగు నింపిందో వివరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ బ్లైండ్నెస్ కంట్రోల్ సొసైటీ డిస్ట్రిక్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఇ.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఆర్ఆర్ %& సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి నేత్రదాన ప్రాముఖ్యతను వివరించారు. సభానంతరం స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ నేత్రవైద్యులుగా ఉచితంగా కార్నియాగ్రాఫ్టింగ్ చేస్తూ సేవలందిస్తున్న డాక్టర్ పి.ప్రభాకరశాస్త్రికి, నేత్రదానాన్ని ప్రోత్సహిస్తున్న మోతుకూరి అరుణకుమార్‌ను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ మేనేజర్ డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




పలుచోట్ల కృష్ణాష్టమి వేడుకలు



ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీ కష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజగోపురం ఎదురుగా గల ప్రాంగణం నందు ఉట్టి కొట్టు వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉట్టికొట్టు వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామారావు పాల్గొని సందడి చేశారు. **కంచికచర్ల:** కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామమోహన్‌రావు, ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ మాట్లాడారు. ఉట్టి కొట్టే పోటీలలో ఈసిఈ ఫైనల్ ఇయర్ విద్యార్థి లోకేసాయి గెలుపొందాడు. **మైలవరం:** మైలవరంలోని లీలావతి పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ మాట్లాడారు. అనంతరం కృష్ణుడు గోపికల వేషధారణలతో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు. **భవానీపురం:** ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికలాంగ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉట్టికొట్టి సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జె.సునీత మాట్లాడారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లిలోని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ బి కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిటిపిఎస్ కాలనీలో ఊరేగింపు నిర్వహించారు. కొండపల్లిలోని యాదవుల బజార్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పశ్చిమ ఇబ్రహీంపట్నంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాదు వేడుకల్లో పాల్గొన్నారు. కోలాటంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. **వత్సవాయి:** మండలంలోని వత్సవాయమ్మ తల్లి దేవాలయం, లింగాలలో శివాలయం, చిట్యాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి, మక్కపేటలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం, భీమవరంలో రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట పట్టణానికి చెందిన విద్యాసంస్థల అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త రంగాపురం నరసింహారావు గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.


దుర్గగుడిలో...


ఇబ్రహీంపట్నంలో...


మైలవరంలో...


అమ్రితసాయిలో...

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
మంగళవారం 27 ఆగస్టు 2024

నిందితులను శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెనమలూరు : కోల్‌కతాలోని మహిళ డాక్టర్‌ని హత్యచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తాడిగడప మునిసిపాలిటీ కార్మిక నగర్-2లో ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెనమలూరు మండల ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి మాట్లాడుతూ మహిళా డాక్టరును హత్య చేసిన కామాంధుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ మాత్మ గాంధీ అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా తిరిగిన రోజునే మనకు నిజమైన స్వతంత్రం వచ్చినట్లని అన్నారని, కానీ ఇప్పుడు పరిస్థితులు చూస్తే పట్ట పగలు కూడా ఆడపిల్ల తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఆడవారి మీద అత్యాచారం చేసే వారిని ఇతర దేశాలలో కఠినంగా శిక్ష అమలు చేస్తారని, మన దేశంలో కూడా అలాంటి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భవాని, యు ఈశ్వరి, డి రవణమ్మ, టీ పార్వతి, సిహెచ్ కోటేశ్వరమ్మ, వెంకటేశ్వరమ్మ, ఏ ఆదిలక్ష్మి, కామేశ్వరి, లావణ్య, బి భవాని, రాణి, గంప మంగమ్మ, కరిమున్నీసా, పుసులూరు లక్ష్మీనారాయణ, విసం సోమశేఖర్, సిహెచ్ రాంబాబు, కష్ణ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైన్లలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-గన్నవరం : మండల కేంద్రమైన బాపులపాడు గ్రామ పంచాయతీలో సోమవారం ఇఓ ప్రసాద్ సోమవారం బ్లీచింగ్ చల్లే కార్యక్రమం, డ్రైన్ లలో పూడిక తీసే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. ఆరోగ్య సిబ్బంది సైతం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుం టున్నారు. కృష్ణాష్టమి పండుగ రోజు శలవు దినమైనప్పటి ఇఓ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ కట్టా నాంచరయ్య దగ్గరుండి గ్రామమంతా తిరుగుతూ సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. గ్రామంలో పచ్చగడ్డి మొలిచిన చోట దోమలమందు పిచికారి చేయించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఇఓ ప్రసాద్ తెలిపారు. కాగా బాపులపాడు మండలంలో ప్రతి గ్రామంలో సోమవారం పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.



ప్రమాదానికి గురైన బాధితులను పరామర్శిస్తున్న ఎంపి బాలశౌరి

ప్రమాద బాధితులకు ఎంపి పరామర్శ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ఉయ్యూరు పట్టణ సమీపంలో సోమవారం ఉదయం ఎన్‌హెచ్ 65 రహదారిపై మచిలీపట్నం నుంచి విజయవాడ వెళ్తున్న ఓ కారు బోల్తా కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. అదే సమయంలో విజయవాడ నుండి మచిలీపట్నం వస్తున్న ఎంపీ బాలశౌరి రోడ్డు ప్రమాదాన్ని చూసి వెంటనే స్పందించారు. తన అనుచరులను రంగంలోకి దించి హుటాహుటిన కారులో ఇరుక్కున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. బాధితులతో ఎంపీ మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. ప్రమాదవశాత్తు ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

అన్న క్యాంటీన్లో భోజనం చేసిన కలెక్టర్ కుటుంబం



ప్రజాశక్తి కలక్టరేట్(కష్ణా) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం మధ్యాహ్నం మచిలీపట్నంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా క్యూలో నిలబడి ఆయన సతీమణి, తండ్రికి కలిపి మూడు టోకెన్లను కొనుగోలు చేసి వారితో కలిసి భోజనం చేశారు. భోజనం రుచిగా ఉందని సంతప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్‌ను పున ప్రారంభించగా, మరుసటి రోజు రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ్యులు వారి నియోజకవర్గాలలో అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. మచిలీపట్నం తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

నూతన సిఐకు శుభాకాంక్షలు



ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే.ఈశ్వరరావును ఆయన కార్యాలయంలో సోమవారం సిపిఎం మండల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాజకీయ కులమతాలకు అతీతంగా సామాన్యులకు సైతం సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయనకు సూచించారు. కేసుల పరిష్కార విషయంలో తమ వంతు బాధ్యతను ఎలాంటి నిస్వార్థం లేకుండా నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందాలని కోరారు. సిఐ ఈశ్వర రావును కలిసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, గోళ్ళ సాంబశివరావు, బి. వెంకటేశ్వరరావు, కలపాల దానయ్య ,దేవు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక నిమ్మలతోట సీయోను వృద్ధాశ్రమంలో సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాల ఆధ్వర్యంలో కరస్పాండెంట్ ఆంద్రు గోమ్స్, ప్రిన్సిపాల్ ప్రశాంతి గోమ్స్ వృద్ధులకు అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పార్వతమ్మ తోటలోని ఆదరణ గహం వృద్ధాశ్రమంలో గోవిందరాజు అశ్విన్ కుమార్ ఆర్థిక సహాయంతో వద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో నర్రా సాయిబాబు, డీసీ తగిరిశ సాంబశివరావు, మోపిదేవి వెంకటేశ్వరరావు, ముమ్మనేని నాని, రాయపాటి రాధాకష్ణ, ఉప్పల సాంబశివరావు, ఏ.ఎల్. ఆర్.కె.ప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహనరావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని పలు ఆటో స్టాండ్లకు సంబంధించిన ఆటో డ్రైవర్లకు అవనిగడ్డ సీఐ యువకుమార్, ఎస్సై కి శ్రీనివాస ్రావు కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం రాజీవ్ సెంటర్లో ఆటో డ్రైవర్లను పిలిపించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ రికార్డ్స్ పరిమితికి మించ ్కుండా ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి ముఖ్య విషయాలపై వారందరికీ కౌన్సిలింగ్ నిర్వహించారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : 'ప్రతి ఇంట విష జ్వరాలు' శీర్షికతో వచ్చిన కథనానికి మండలంలోని పంచాయతీ అధికారులు స్పందించారు. గన్నవరం పంచాయతీ పరిధిలో రాయనగర్, సొసైటీ పేట ఏరియాల్లో మురు గు కాలువల్లో పూడికలు తీయించారు. మురుగు నీరు లేకుండా అలాగే దోమల మందు పిచికారి చేయిస్తున్నట్లు సర్పంచ్ సౌజన్య తెలిపారు. మురుగు కాలవల్లో పూడికలు తీసిన మట్టిని తొలగిస్తున్నామన్నారు. అలాగే అల్లాపురం సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్నబాబు ఆధ్వర్యంలో అల్లాపురం గ్రామంలో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అలాగే ఎఎన్ఎం శ్రీదేవి ఆశ వర్కర్ సుజాత, పంచాయతీ కార్యదర్శి సత్యం బాబు ఫీవర్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అచ్చయ్య రాము, మరియదాసు శివప్రసాద్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



అల్లాపురంలో దోమల మందు పిచికారి చేయిస్తున్న సర్పంచ్ డొక్కు వెంకన్న



గన్నవరంలో మురుగు కాలవల్లో పూడిక తీస్తున్న దశ్యం

కెవిలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నంలో 2వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఖాళీ గా ఉన్న సీట్ల భర్తీకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తు న్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ మహ్మద్ అసీఫ్ హుస్సేన్ సోమవారం తెలిపారు. ఆసక్తి గల 2 వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ అర్హత గల వారు ఈ నెల 29 వ తేదీ లోగా పిఎమ్ శ్రీ కేంద్రీయ విద్యాలయ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసే వారు పూర్తి వివరాల కోసం పిఎమ్ శ్రీ కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నం కార్యాలయంలో పని వేళల్లో సంప్రదిం చాలన్నారు.

నేటి నుండి ఎస్ఎఎంపి-1 పరీక్షలు : డిఇఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ఫార్మేటివ్ అసెస్మెంట్(ఎఫ్ ఏ-1) పరీక్షను సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్ (ఎస్ఏఎంపి-1)గా మార్పు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి తాహేర సుల్తానా సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుండి ఆగష్టు నాలుగో తేదీ వరకు ఎస్ఏఎం పై-1 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తాహెరా సుల్తానా తెలిపారు. ఒకట నుండి 8 వ తరగతి వరకు క్లాస్ బేస్ అసెస్మెంట్ పద్ధతిలో ఓఎంఆర్‌తోనూ తొమ్మిది, పది తరగతులకు రెగ్యులర్ పద్ధతిలో నాన్ సిబిఎ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ యాజమాన్యాలకు చెందిన పాఠశాలలకు జిల్లా సాధారణ పరీక్షల విభాగం డిసిఇబి నుండి ప్రశ్నాపత్రాలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు తరగతి ఉపాధ్యాయులు తయారుచేసిన ప్రశ్నాపత్రాలతో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు ఇప్పటికే మండలాలకు సరఫరా చేశామన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన ప్రశ్నాపత్రాలు లీకేజీ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీరమ్యకు ట్రిపుల్ ఐటిలో సీటు



ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడుకు చెందిన శానం శ్రీ రమ్యకు నూజివీడు ట్రిపుల్ ఐ.టిలో స్పోర్ట్స్ కోటా (ఫెన్సింగ్)లో సీటు సాధిం చినట్లు ఫెన్సింగ్ శిక్షకులు ధనియాల నాగరాజు పత్రికలకు తెలిపారు. క్రమశిక్షణగల రమ్య ఇటు చదువులో అటు క్రీడలలో ఉత్తమంగా రాణిస్తోం దన్నారు. రమ్యకు ట్రిపుల్ ఐటిలో సీటు వచ్చినందుకు రాష్ట్ర ఫెన్సింగ్ సంఘం అధ్యక్ష, కార్యదర్సులు, నాగేశ్వరరావు, కష్ణ మోహన్, ఉపాధ్యక్షులు సతీష్ బాబు అభినందలు తెలిపారు.

పొట్టి శ్రీరాములు స్మారక మందిరం సందర్శన

ప్రజాశక్తి-అవనిగడ్డ : చెన్నైలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పొట్టి శ్రీరాములు స్మారక మందిరాన్ని సందర్శించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు బలిదానం చెందిన స్మారక మందిరాన్ని సోమవారం సందర్శించి నివాళులర్పించినట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు స్మారక మందిరం కార్యనిర్వాహకులు అనిల్ కుమార్ రెడ్డి, గుడిమెట్ల చెన్నయ్య, రచయిత భువనచంద్ర, జేఎం నాయుడు నారాయణ గుప్తా తదితరులు బుద్ధ ప్రసాద్ ను సత్కరించారు.

నేత్రదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురు గ్రామానికి చెందిన ఓలేటి వెంకటేశ్వరరావు మతి చెందగా కుటుంబ సభ్యులు కార్నియాలు దానం చేశారు. గ్రామస్థుడు, విశ్రాంత నేవి ఉద్యోగి కిషోర్ వెంకటేశ్వ రరావు కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి అవగాహన కలిగించారు. తద్వారా సోమవారం ఉదయం వాసవి క్లబ్ అధ్యక్షులు గోళ్ళ ద్రోణ పూర్ణ చంద్రరావు, విజయవాడ ఎల్.వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది వచ్చి మతుడు వెంకటేశ్వరరావు నేత్రాల నుంచి రెండు కార్నియాలు సేకరించి తరలించారు. ఇద్దరు అంధులకు కంటి చూపు ప్రసాదించేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను వెంటాడుతున్న నీటి కష్టాలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో సాగు, తాగునీటికి మరింత మేలు చేకూర్చేలా చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రైతులకు కష్టాలు మిగిల్చింది. నియోజకవర్గంలో సాగుకు ఏలూరు కాల్వ కీలకమైన వనరు. నాలుగు మండలాల పరిధిలనూ వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మొత్తంగా రెండు జిల్లాల్లో 1.15 లక్షల ఎక రాలు, 82 గ్రామాలు సాగు, తాగునీటికి దీని పైనే ఆధారపడి ఉన్నాయి. కానీవైసిపి హయాంలో కనీస నిర్వహణ చేపట్టలేదు. ఏటా ఖరీఫ్ కు ముందు గుర్రపు డెక్క తొలగించడం, నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పూడిక తొలగించడం వంటి పనులేవీ చేయలేదు. రైతులకు ఏటా సాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఏలూరు కాల్వను సీఎం జగన్ పూర్తిగా విస్మరించారు. అయిదేళ్లలో ఒక్క ఏడాది కూడా పూర్తి స్థాయిలో కాల్వ నిర్వహణ పనులు చేపట్టడం కానీ, పూర్తి సామర్థ్యం మేరకు నీరు విడుదల చేయడం కానీ జరగలేదు. రైతులు ఖరీఫ్ కు నానా అగచాట్లు పడ్డారు. నాగార్జునసాగర్ కాల్వ ద్వారా నియోజ కవర్గానికి గతంలో అరకొరగానైనా నీళ్లు వచ్చేవి. ఏటా రబీ సీజన్లో నాలుగు నెలలు నీరందించాల్సి ఉండగా, వైసిపి వచ్చిన తర్వాత ఆ సంగతే మర్చిపోయినట్లుగా వ్యవహరించారు. దీంతో మెట్ట గ్రామాల్లో పొలాలకు నీరందక చెరువులు నిండక దుర్భిక్ష పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి.

వర్షాలు లేకపోవడం, పులిచింతల అక్కరకు రాక పోవడంతో గతంలో పోలవరం కుడి కాల్వ నుంచి కృష్ణా నదిలోకి గోదావరి జలాలను మళ్లించి సాగు, తాగు అవసరాలు తీర్చేవారు. పోలవరం కాల్వ నుంచి సుమారు 70 కి. మీ. అక్కడ్నుంచి మరో 65 కి.మీ ప్రవహిస్తే కానీ ఆయకట్టుకు నీరందని పరిస్థితి దీనిని మరింత వేగవంతం చేసేలా గత తెదేపా ప్రభుత్వ హయాంలో మళ్లింపు పథకం మంజూరు చేశారు. ఆ తర్వాత వైసిపి పూర్తిగా విస్మరించింది. నియోజకవర్గంలో బాపులపాడు. గన్నవరం మండలాల్లోని మెట్ట ప్రాంతంలో చాలా గ్రామాలు నాగా ర్జునసాగర్ మూడో జోన్ పరిధిలో ఉన్నాయి. కాల్వల వ్యవస్థ ఉన్నా చిట్టచివరి కావడం, ప్రవాహం సక్ర మంగా లేకపోవడం అరకొరగానే నీళ్లందుతుండేవి. దీనిని మెరుగుప ర్చేందుకు ప్రపంచ బ్యాంకు నిధు లతో ఆధునికీకరణ పనులు చేప ట్టారు 2014-18 మధ్య కాలంలో బాపులపాడు మేజర్ నుంచి 9 కి.మీ వరకు ఒక విడ తగా, 9 కి.మీ నుంచి 19 కి మీ వరకు మరో విడతగా కాల్వకు కాంక్రీట్ లైనింగ్, రాతి కట్టడాల స్థానే సిమెంట్ నిర్మాణాలు జరి పారు తద్వారా సాగర్ జలాలు సాఫీగా ప్రవహించడంతో పాటు, అనధికార గండ్లకు అడ్డుకట్ట పడి, భవిష్యత్తులో చింతలపూడి ఎత్తిపో తల ద్వారా వచ్చే గోదావరి జలాలు పరుగులు పెట్టేలా రూపకల్పన చేశారు కానీ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సాగర్ జలాలు రావడమే గగనంగా మారిపో యాయి. బాపులపాడు, వేంపాడు మేజర్లు, కేసరపల్లి మైనర్ కాల్వల ఆయకట్టుకు ఒక్క ఏడాది కూడా పట్టుమని పది రోజులు నిర్విరా మంగా నీరు చేరలేదు. దీంతో పాటు అనుసంధాన కాల్వలను పట్టించుకో లేదు. ఈ ఐదేళ్లలో ఒక్క ఏడాది కూడా సాగు అవ సరాలకు సక్రమంగా నీరు చేరింది లేదు రైతులు ఆర్థికంగా నష్టపోయి ఇంజిన్లు, మోటార్ల సాయంతో పొలాలు తడుపుకోవాల్సిన దుస్థితి దాపురించింది. ఏలూరు కాలంలో పూర్తిగా గుర్రపుడెక్క పెరిగిపోయి నీటి ప్రవాహానికి ఇబ్బంది కలిగిస్తుంది. పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయకపోవడంతో ఆయిల్ ఇంజన్ పెట్టుకొని నీటిని పెట్టుకోవాల్సిన పరిస్థితి రైతులకు వచ్చింది. గుర్రపు డెక్కను తొలగించడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. కూడిక తీయించే పనులు చేపట్టడం లేదు. ఈ కాలవ నుంచి దిగువ ప్రాంతాలకు నీటిని వదిలి చెరువులు నింపుకోవాల్సిన పరిస్థితి ఉంది. కానీ ప్రభుత్వ అలక్ష్యం వల్ల చెరువులకు నీరు అందడం లేదు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి వ్యవస్థ బలోపేతానికి ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు.





ఎంఎల్‌ఎపై తహశీల్దార్ ఆరోపణలు నిరాధారం : టిడిపి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: తిరువూరు ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావుపై ఎ.కొండూరు మండల తహసీల్దార్ బి.ఆశయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎ.కొండూరు మండల టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఎ.కొండూరులో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కొలికపూడిపై వ్యక్తిగత ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా కావాలనే తప్పుడు వ్యాఖ్యలు చేసిన తహశీల్దార్ ఆశయ్యను విధుల నుండి వెంటనే తొలగించాలని, తన వెనుక ఉండి నడిపిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.సజనను పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ఎమ్మెల్యే కొలికపూడి తిరువూరు నియోజకవర్గ గడ్డపై అడుగుపెట్టిన మొదలు పేదలకు అనేక సేవా సహాయ కార్యక్రమాలు చేస్తూ, యువతకు ఆర్థిక సహాయం చేస్తున్నారని, ఇది చూసి ఓర్వలేక కావాలనే కొంతమంది బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, బేషరతుగా తహసీల్దార్ ఎమ్మెల్యే కొలికపూడికి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఎ.కొండూరు మండలాన్ని దత్తత తీసుకొని కిడ్నీ బాధితుల కోసం ఒక కోటి 60 లక్షలు మంజూరు చేయించి కృష్ణా జలాల కోసం పైప్ లైన్ వేయించి తిరువూరు నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల సమస్యలను తన కుటుంబ సమస్యలుగా భావిస్తూ అమరావతి ఉద్యమం కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి కొలికపూడి అని కొనియాడారు. నీతి నిజాయితీకి కట్టుబడి పని చేసే వ్యక్తిపై ఆరోపణలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, రాంప్రసాద్ రెడ్డి, ఏలియాబాబు, భీమా నాయక్, పీక్లానాయక్, బి.గోపిరాజు, ఎం.హరిబాబు, ఎం.నరసింహారావు, గణేష్ష తదితరులు పాల్గొన్నారు.

పుట్రేలలో కొలికపూడి పర్యటన

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామం దళితవాడలో కొలికపోగు మోషే 5వ వర్ధంతి కార్యక్రమంలో



ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మోషే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పుట్రేల గ్రామం దళితవాడ మరియు రామానగరం పర్యటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కేంద్రాల సంయుక్త అధ్వర్యంలో తిరువూరు బస్ స్టేషన్‌లో హెచ్ ఐవి, ఎయిడ్స్ నివార ణపై ప్రయాణికులకు, కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైడ్సు ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మి హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గురించి, సుఖ వ్యాధులు, చికిత్స, కండోమ్ ఉపయోగాల గురించి ఆమె వివరించారు.



యుపిఎస్ సాధన పట్ల వేడుకలు



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: యూనిఫైడ్ పెన్షన్ విధానం (యూపీఎస్) సాధించడంతో గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు వద్ద సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. గత 20 సంవత్సరాల నుంచి ఏఐఆర్ఎఫ్ మరియు ఎస్ సీఆర్ఎంయూ అలుపెరుగని పోరాటాల ద్వారా యూపీఎస్ ను సాధించు కోగలిగినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గుంటుపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎం.వి.ఎం నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ పీఎస్ విధానంలో మార్పులు చేసి యూపీఎస్ విధానం ద్వారా కార్మికులకు పెన్షన్ గ్యారెంటీ ఇవ్వడం అందరికీ సంతోషదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి చైర్మన్ తమ్మా సుబ్బారెడ్డి, జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్కల శ్రీనివాసరావు, బ్రాంచి ట్రెజరర్ కె.సురేష్, చిలక ఆనంద్, బాబు పాల్గొన్నారు.

యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ సాధించినందుకు ఎన్ఎఫ్ఐఆర్ అండ్ ఎస్ సీఆర్ఈఎస్ జనరల్ సెక్రటరీ మర్రి రాఘవయ్య పిలుపు మేరకు గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ మెయిన్ గేటు వద్ద సోమవారం కార్మిక విజయోత్సవ సభ జరిగింది. ఎన్ఎఫ్ఐఆర్, ఎస్ సీఆర్ఈఎస్ ఉద్యమాల ఫలితంగానే ఎన్‌పీఎస్‌ను రద్దు చేయించి యూపీఎస్ ను సాధించుకోగలిగామని సంఘ్ వర్క్ షాప్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ, బ్రాంచి కార్యదర్శి గద్దా సురేష్ అన్నారు. సభకు పామర్తి శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి పి.వి.సాయి, జి.సుధాకర్, బోయాజ్, నాగ మద్దయ్య, లాలియా నాయక్, ఎం.డి.రబ్బానీ, కె.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.



చెక్ డ్యామ్ వద్ద పనుల పరిశీలన

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని పోలంపల్లి గ్రామంలో నిర్మించిన మున్నేరు చెక్ డాం గండ్లు పడిపోయి పైనుంచి వచ్చే వరద గండ్ల ద్వారా దిగుకు నీళ్లు పోతున్నాయి. ఈ మధ్యకాలంలో వచ్చినటువంటి అధిక వర్షాలకు మున్నేరు డ్యాం వద్ద ఇదివరకు వేసిన ఇసుక కట్టలు తెగిపోయి మున్నేరు నీరు అంతా కాలవకు ఎక్కకుండా నీరు మొత్తం ఏటి ద్వారా సముద్రానికి వెళ్లి మున్నేరు డ్యామ్ కింద ఉన్న పంట పొలాలకు సరిగా నీరు అందకపోవడంతో రైతులు భయాందోలనకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రైతులతో, నాయకులతో కలిసి పరిశీలించి గండిని పూడ్చాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో సోమవారం గండి పూడ్చే పనులను రైతులు, అధికారులు, నాయకులతో కలిసి తాతయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆవుల రామారావు, వంకాయలపాటి బ్రహ్మం, సామినేని నాగేశ్వరావు, వంకాయలపాటి శ్రీను పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి-మైలవరం: నోబెల్ గ్రహీత, భారతరత్న సెయింట్ మదర్ థెరిస్సా జయంతిని స్థానిక మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్లు వంగూరు రమేష్ బాబు, మల్లెల అనిల్, కాసుల నాగమణి, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని సెయింట్ ఆన్స్ హాస్పిటల్ వద్ద గల మదర్ థెరిస్సా విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు, అభాగ్యులకు, రోగులకు అండగా ఉండి నిస్వార్థమైన సేవలందించిన మదర్ థెరీసా జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధానంద్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని సార్థకం చేసి ప్రతి ఒక్కరు తోటివారి పట్ల ప్రేమతో, దయతో బీదలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అల్లిక నరసింహారావు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ముక్తేశ్వరరావు, వత్సవాయి మండలం యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పెసరమల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ కరిసే మధు ఆధ్వర్యంలో ఘనంగా మదర్ థెరిస్సా





జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవర్ టూ సేవ్ హ్యూమన్ రైట్స్, ఆంధ్రప్రదేశ్ రిపబ్లిక్ అండ్ సేన రాష్ట్ర అధ్యక్షులు కొలుకులపల్లి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.


సామ్‌సంగ్ గెలాక్సీ ఎ55, ఎ35 విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్‌ఫోన్‌లు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో అందుబాటులోకి వచ్చాయి.అని శాంసంగ్ రీజనల్ ఇంఛార్జి కె .ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఆఫర్ కింద, గెలాక్సీ ఏ55 5జీ ధర రూ. 33,999, గెలాక్సీ ఏ35 5జీ ధర రూ. 25,999గా అందుబాటులోకి తీసుకువచ్చిన ట్లు తెలిపారు.. ఇవి గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, ఉన్నాయని అన్నారు .సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఐదేళ్ల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్లను కలిగి ఉన్నాయి.అని తెలిపారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి



ఘంటసాలలో నివాళులర్పిస్తున్న సర్పంచ్, ఎంపిటిసి తదితరులు



అవనిగడ్డలో...



ఉయ్యూరులో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : సేవాభావం, దయాగుణానికి ప్రతీక నిలిచిన మదర్ థెరిసా ప్రేమ తత్వం, సేవానిరతికి ఉన్న తిరుగులేని శక్తిని ప్రపంచానికి చాటారని లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ డిప్యూటీ సెక్రటరీ నూకల వెంకట సాంబశివరావు అన్నారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుక ఘనం గా నిర్వహించారు. అంబేద్కర్ నగర్ లో థెరిస్సా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీచే సారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విశ్వజనీయమైన ప్రేమకు థెరిసా నిదర్శనమని , పేద వారి పట్ల ప్రేమ, జాలి, దయ కలిగి నడుచుకోవడం అమెను స్ఫూర్తిగా తీసుకో వాలన్నారు. మానవతా వాదిగా తన సేవలద్వారా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని ఇస్మాయిల్ అన్నారు. సేవా భావంలో థెరిసా జీవిత సందేశాన్ని ఆదర్శంగా తీసుకుని లయన్స్ క్లబ్ సేవలు కొనసాగుతాయన్నారు. క్లబ్ ట్రెజరర్ దినవహి ప్రసాద్ తదితరు లు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎదుట గల మదర్ తెరిసా విగ్రహానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వా హకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బిపిఎల్ ప్రసాద్, న్యాయవాది దామెర్ల నాగరాజు మునిపల్లి వెంకటేశ్వరరావు, పాస్టర్ ప్రసాద్ సాయి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మదర్ తెరిసా చిత్రపటానికి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవలను కొనియాడుతూ ఆమె సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, టిడిపి నాయకులు బం డే రాఘవ, బచ్చు రఘునాథ ప్రసాద్, ఘంటసాల రాజమోహన్రావు, లుక్కా పిచ్చయ్య, కొల్లూరి వాసు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఘంటసాల : నేటి తరం యువత మదర్ థెరిస్సా ఆశయాల సాధనకు కృషి చేయాలని దేవరకోట గ్రామ సర్పంచ్ మద్దాల వెంకటేశ్వ రావు, ఎంపిటిసి సభ్యురాలు కొప్పుల రాములమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ఘంటసాల మండల పరిధి దేవరకోటలోని ఎంపిపి స్కూల్లో మదర్ థెరిస్సా 114 జయంతి వేడుకలను మదర్ దెరిస్సా సేవా సమితి అధ్యక్షులు కొడాలి శ్యామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపిటిసిలు మాట్లాడుతూ 12 సంవత్సరాల వయస్సులో ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు అని కొనియాడారు. కుష్ఠు వ్యాధితో బాధపడే వారికి ప్రతీ రోజు సేవ చేస్తూ, అనాథలకు అండగా నిలిచారని కొనియాడారు. ఎంతో మందిని ఆదరించి వారి సమస్యలను తన సమస్యగా భావించి సేవ చేయగలిగిన శక్తి ఒక్క మదర్ థెరిస్సాకే సాధ్యపడిందని గుర్తు చేసుకున్నారు. పలు సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు సేవలందిస్తున్న కొడాలి శ్యామ్యూల్ అభినందనీయులని, మరిన్ని సేవా కార్యక్ర మాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పుట్టి వెంకటేశ్వరరావు, బోలెం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పరిశె సాంబశివరావు, వార్డు సభ్యులు కొడాలి పండు, కొడాలి ప్రభాకర్, కొప్పుల మునీశ్వరరావు, బోలెం శివ, కైతేపల్లి చిన్నోడు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఆధ్వర్యంలో పేదలకు భోజనం అందజేశారు. సోమవారం స్థానిక తుమ్మల రామబ్రహ్మం పార్కులో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవతావాది మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆకలితో ఉన్న పేదలకు భోజనం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్, రాజా, శ్యాం, తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అడుసుమిల్లి వెంకటరమణ ఆర్థిక సహాయంతో ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. తొలుత లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ, వైసిపి ప్రసాద్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజా, కె రాధాకృష్ణ, జి రామకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పోరంకి బిజేఆర్ నగర్లో మదర్ థెరిసా విగ్రహానికి పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసిన మహనీయురాలు అని కొనియాడారు. తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కోదూరు : భారతరత్న, నోబుల్ శాంతి అవార్డు గ్రహీత మదర్ తెరిసా 114వ జయంతిని టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు సూచనలతో సోమవారం కోదూరులో ఘనంగా నిర్వహిం చారు. స్వతంత్రపురంలోని ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్లు అందించి వైద్య సిబ్బందిని శాలువాకప్పి, మదర్ తెరిసా చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్ గ్రూపు సభ్యులు వేముల వేలాద్రి,వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు



మచిలీపట్నంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపి



గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాష్టమిని పురస్కరించుకుని సోమవారం నగరంలో పలు చోట్ల నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జనసేన పార్టీ మచిలీపట్నం ఇంఛార్జ్ బండి రామకృష్ణలు పాల్గొన్నారు. స్థానిక జవ్వారుపేటలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో తొలిగా విగ్నేశ్వరుడు పూజను గావించి తదుపరి కృష్ణాష్టమిని పురస్కరించుకొని విశిష్ట పూజలు నిర్వహించామని గద్దరాజు తెలిపారు. అనంతరం కోలాటం శ్రీకృష్ణ లీలామత గానం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉట్టికొట్టిన యువతకు ప్రోత్సాహక నగదు ప్రథమ బహుమతి 3వేలు ద్వితీయ బహుమతిగా 2వేలు తతీయ బహుమతిగా వెయ్యి రూపాల నగదును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ, జ్యోతి, సురేష్,ఇందిర, రజిని, వాణి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నంలో బందరులోని కోదండ రామాలయం, జవహర్ పేట, గొడుగుపేట, రుద్రవరం పంచాయతీ ఆర్.గొల్లపాలెం, యాదర, 48వ డివిజన్ నిజాంపేటలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఎంపీ బాలశౌరితో కలిసి ఉత్సాహంగా కర్రసాములో పాల్గొన్నారు. గోమాతకు పూజలు చేశారు. మచిలీ పట్నంలో కృష్ణాష్టమి వేడుకల నిర్వహణ కోసం ప్రత్యేకంగా మండపం కావాలని యాదవ సోదరులు అనేక సంవత్సరాలుగా కోరుతున్నారని, దాన్ని సాకారం చేసి చూపిస్తానన్నారు. వచ్చే ఏడాది కృష్ణాష్టమి వేడుకలు కొత్త మండపంలో నిర్వహించుకుంటారని హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ను ఆలయ అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోతన స్వామి, అన్నం హరి రామకృష్ణ, పోతుల రాము, కాట్రెడ్డి నాగ మురళి, బచ్చుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో పలుచోట్ల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంత రోడ్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణుని వేషధారణతో సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహించి, కృష్ణుడి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని పెదపారుపూడి చెరువు గట్టు సెంటర్లో వేంచేసిన శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వెంట్రప్రగడ శ్రీ పట్టాభిరామ భద్రాలయం ఆవరణలో భక్తులచే, చిన్నారులు ప్రత్యేకంగా కృష్ణాష్టమి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించి అనంతరం ఉట్టి కొట్టి తన భక్తిత్వాన్ని చాటుకున్నారు. చిన్న పారుపూడి బోయినమ మరేశ్వరరావు సెంటర్లో శ్రీకృష్ణ జన్మ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. టిడిపి నాయకులు దానబోయిన వెంకటనారాయణ, బోయిన అమరేశ్వర రావు, జాజుల రమేష్ ,పామర్తి నాగ మల్లేశ్వర స్వామి, కర్రేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం మాజీ సభ్యులు వెంకట్ మృతి



ప్రజాశక్తి-విజయవాడ : సిపిఎం మాజీ సభ్యుడు, గతంలో డివై ఎఫ్ఐలో పని చేసిన రాణిగారితోట నివాసి దమ్మా వెంకటేశ్వరరావు (వెంకట్) (50) గుండెపోటుతో మృతి చెందగా, సోమవారం అంత్య క్రియలు జరిగాయి. గత శనివారం భీమవరంలో చనిపోయిన వెంకట్ రాణిగారి తోటలోని తన స్వగృహానికి ఆదివారం మృతదేహాన్ని తీసు కొచ్చారు. ఈయన మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నాయకులు టి చంద్రశేఖర్, ఎన్ హరినారాయణ, ఇతర పార్టీ సభ్యులు సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెంకట్ తండ్రి భాస్కరరావు కూడా మాజీ పార్టీ సభ్యుడు. కుటుంబం మొత్తం పార్టీకి సానుభూతిగా ఉంటూ వచ్చింది. వ్యాపారం నిమిత్తం ఇటీవల విజయవాడ నుంచి భీమవరం వెళ్లి అక్కడే వ్యాపారం చేస్తున్న క్రమంలో వెంకట్ గుండెపోటుకు గురై మృతి చెందాడు. సిపిఎం సభ్యుడిగా, డివైఎఫ్ఐలో చురుకుగా పని చేశారని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.

నాగరాజు మృతికి సంతాపం

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, గూడూరు పంచాయతీ వార్డు సభ్యులు డొక్కు నాగరాజు సోమవారం మృతిచెందారు. నాగరాజు పార్థివ దేహాన్ని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ సందర్శి ంచి నివాళు లర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి , గోపి నాగబాబు, ఎన్ ఏ బేగ్, అట్టూరి శ్రీను ,మాకి నుల్లా, నలిగిలి కిరణ్, సాతా కుమార్ స్వామి, పార్టీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

కౌన్సెలింగ్ ద్వారా విద్యార్థుల్లో మార్పు

ప్రజాశక్తి-గంపలగూడెం: టీనేజ్ దశలో ఉన్న విద్యార్థినీ- విద్యార్థుల్లో కౌన్సిలింగ్ ద్వారా కొంత మార్పు తేవచ్చని ఇంపాక్ట్ మోటివేటర్ పి.వాణి పేర్కొన్నారు. 45 రోజులు పాటు ఇంపాక్ట్ ఫౌండేషన్ (హైదరాబాద్)సంస్థ నందు శిక్షణ పొంది తగిన అర్హత పత్రాన్ని సికింద్రాబాద్ హోటల్ గ్రాండ్ మిర్యాలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అందుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు పెడ త్రోవ పడుతున్న నేపథ్యంలో కొంతమంది నైనా మార్చేందుకు ఈ శిక్షణ పొందినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు ప్రధానంగా తాము కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలియజేస్తూ, తన కౌన్సిలింగ్ ద్వారా కొంతమంది అయినా భవిష్యత్తును ఎంపిక చేసుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.వాణి భర్త (ఆర్ఎంపి వైద్యుడు) నారాయణ ఇప్పటికే ఈ ఇంపాక్ట్ సంస్థ ద్వారా సేవలందిస్తున్నారు.

పిడిలైట్ రాఫ్ కొత్త తయారీ కేంద్రం ప్రారంభం


ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ జక్కర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భారత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్ణాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడ నుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో ప్రీమియం, ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్ పరంగా స్థిరమైన పెరుగుదలకు కొత్త యూనిట్ ఉపయోగ పడుతుంది అన్నారు. వినియోగదారులకు మెరుగైన ఎడ్హెసివ్ పదార్థాలను అందించడం, తయారీని మార్కెట్లకు చేరువ చేయడం మా లక్ష్యం అని అన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఎంఎల్‌ఎ సుజనాచౌదరి

ప్రజాశక్తి-భవానీపురం

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత నివ్వాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. భవానీపురం 43వ డివిజన్ రోజ్ గార్డెన్ పార్కులో ఏర్పాటు చేసిన స్కేటింగ్ రింక్‌ను సోమవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ రోజ్ గార్డెన్ పార్కులో తన చేతుల మీదుగా స్కేటింగ్ రింక్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ. 73 లక్షల వ్యయంతో 150 మీటర్ల స్కేటింగ్ రింక్‌ను క్రీడాకారుల సౌకర్యార్థం నిర్మాణం జరిగిందన్నారు. శిక్షణ పొందిన కోచ్‌ల పర్యవేక్షణలో బాల బాలికలకు స్కేటింగ్‌లో శిక్షణ ఇస్తారని స్థానిక క్రీడాకారులు స్కేటింగ్ రింక్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో క్రీడా వ్యవస్థను బలోపేతం చేసి క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. పేద, మధ్యతరగతి క్రీడాకారుల సాధనకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి ఇండోర్ స్టేడియాల నిర్మాణాలను చేపట్టి క్రీడా వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. అనంతరం 2023 చైనాలో నిర్వహించిన ఏషియన్ గేమ్స్ ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కైవల్య, చైత్ర దీపికలను అభినందించారు. అనంతరం హెచ్‌బి కాలనీ అబ్దుల్ కలాం పార్కులో ఏర్పాటుచేసిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్ పిచ్‌ను ఎమ్మెల్యే సుజనా ప్రారంభించారు. క్రీడాకారులు సమయాన్ని వథా చేయకుండా చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయస్థాయిలో పతకాలను సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కష్ణా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిస్టిక్ కోచ్ సత్యం, షేక్ ఖాదర్ బాషా, బబ్లు, నాయకులు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు, యేదుపాటి రామయ్య, ముదిరాజ్ శివాజీ, తిరుపతి సురేష్, విశ్వేశ్వరరావు, కొనికి కొండయ్య, కోటేశ్వరరావు, ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



స్కేటింగ్ రింక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి

ఉర్దూ పోస్టులను భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్ బాషా

ప్రజాశక్తి - వన్‌టౌన్

ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని రూట నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులుగా షేక్ ఇక్బాల్ పాషా, ప్రధాన కార్యదర్శిగా ఎమ్‌డి.అస్ఘర్ రుషది, ఆర్థిక కార్యదర్శిగా సయ్యద్ హఫీజ్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ జిల్లా విస్తృత సమావేశం సోమవారం మౌలానా ఆజాద్ మునిసిపల్ ఉర్దూ హైస్కూల్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.ఎస్. ఇమామ్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రూట జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ ముస్తాక్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అమీరున్నిసా, వైస్ ప్రెసిడెంట్‌గా రజియా సుల్తాన, అడిషనల్ జనరల్ సెక్రెటరీగా మార్హబా సుల్తానా, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇమామ్ బాషా మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను జనరల్ పోస్టులుగా మార్పు చేసి, ఖాళీగా ఉన్న అన్ని కేటగిరి ఉర్దూ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు ఉర్దూ స్పెషల్ డిఎస్‌సికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూట రాష్ట్ర అధ్యాపక అసోసియేషన్ అధ్యక్షులు హఫీజ్ అహమద్ మాట్లాడుతూ ఉర్దూ జూనియర్ కళాశాలల్లో లెక్చలర్ల పోస్టులను భర్తీకి తగిన చర్యలు తీసుకువాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఈ సమావేశంలో హైస్కూల్ అచ్యూవ్‌మెంట్స్ ఎమ్‌డి రియాజుద్దీన్ బాష, ఎమ్‌డి. హుస్సేన్, ఎమ్.డి. నయీమ్ అహ్మద్, ఇర్ఫాన్ పాషా మాట్లాడారు.



వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్

కడుపులో 8వ నెలల పసికందు చనిపోయి అంతర్గతంగా రక్తస్రావం జరిగి ప్రస్తుతం ఐసీయూలో బాధిత మహిళ సునీత చికిత్స పొందుతోంది. గాంధీనగర్‌కు చెందిన సునీత భర్త కళ్యాణ్ రాజు రాపిడో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో "దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్" వారి తరపున చెక్ రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని గవర్నర్‌పేట కానిస్టేబుల్ చిట్టిబాబు సోమవారం హాస్పిటల్‌కి వెళ్లి వారికి సహాయం అందించడం జరిగింది. పేదవారికి, ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు వారు కతజ్ఞతలు తెలిపారు.

తిరుపతయ్య మృతికి నివాళి

ప్రజాశక్తి-వత్సవాయి

మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని దారెల్లి తిరుపతయ్య (80) అనారోగ్యంతో మృతిచెందారు. తిరుపతయ్య మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు, మండేపూడి చంద్రశేఖర్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గౌతమ్ స్కూల్ అధినేత సూర్యారావుకు అవార్డు



ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లో గల శ్రీ గౌతమ్ విద్యా సంస్థల అధినేత, బెస్ట్ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు, విద్యా సేవా రత్న అవార్డు, లయన్స్‌లో మైల్ స్టోన్ చెవరన్ అవార్డు గ్రహీత అయిన లయన్ ఎన్. సూర్యారావుకు ఎక్స్ రే సాహితీ సాంస్కృతిక సంస్థ వారు ఆయన సేవల గుర్తింపుకు గానూ "మథర్ థెరిస్సా సేవ అవార్డు"కు ఎంపిక అయ్యారు. ఈ అవార్డును సోమవారం గాంధీనగర్‌లో గల హనుమంతరాయ గ్రంథాలయంలో అవార్డు ప్రధానం నగర ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. గతంలో అనేక అవార్డులు, రివార్డులు స్వీకరించి, సమాజంలో తనదైన రీతిలో నిస్వార్థంగా సేవలు అందించడం నాకు భగవంతుడు ఇచ్చిన గొప్ప వరంగా మథర్ థెరిస్సా అవార్డు గ్రహీత సూర్యారావు తెలియజేశారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే జెవివి లక్ష్యం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక వార్షిక సమావేశం స్థానిక క్రాంతి హైస్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి కొండపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మామిడి సీతారామారావు అధ్యక్షుడు వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 36 సంవత్సరాల నుండి సామాన్య ప్రజలకు శాస్త్ర విజ్ఞానం ప్రచారం చేయడం, శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను చాందస భావాలను అరికట్టాలని జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెరగడానికి చెకుముకి సైన్స్ సంబరాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. కొండపల్లి శాఖ కార్యదర్శి ఎస్కే సర్దార్ సాహెబ్ గత సంవత్సర కాలంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాలను తెలియజేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ అధ్యక్షులు సంపసాల నాగరాజు ఎస్ మస్తాన్ వలి, ఏ ఎలమందయ్య, సిహెచ్ నాగరాజు, బి డేవిడ్ రాజ్, సిహెచ్ కష్ణ చేతన్ మురళి, జి సురేష్ బాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెవివి గౌరవాధ్యక్షులు సీతారామారావు



వికలాంగ విద్యార్థులకు అన్నదానం


ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని సోమవారం క్రాంతి హైస్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థినులు వారి పాకెట్ మనీ దాచుకొని సమాజ సేవకు వినియోగించారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ లోని సహాయ మాత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల సహకారంతో భోజనం ఏర్పాటు చేసి అక్కడకు తీసుకొని వెళ్ళి వారికి ప్రేమగా వడ్డించారు. అంతేకాకుండా తినలేని వారికి స్వయంగా తినిపించారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో సమాజ సేవ పట్ల అవగాహన కలగడమే కాకుండా సమాజం పట్ల వారికి ఉండవలసిన బాధ్యత కూడా తెలిసి వస్తుంది. తమకి ఉన్న దాంట్లో తప్పని సరిగా ఎంతోకొంత సమాజ సేవకు కేటాయించాలని విద్యార్థినులకు వివరించడం జరిగినది. సంవత్సరంలో ఒక్కరోజు తప్పనిసరిగా హైస్కూల్ విద్యార్థులతో ఇటువంటి కార్యక్రమాలు చేసేలా పాఠశాల సర్వీస్ క్లబ్ ఇన్చార్జ్ యాస్మిన్ తెలియజేశారు. ఆరు నుండి తొమ్మిది తరగతి విద్యార్థులు నెలకు ఒక సెక్షన్ చొప్పున వివిధ ప్రదేశాలలో మార్చి నెల వరకు ఈ సర్వీస్ లను విస్తరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థినిలు, ఉపాధ్యాయులు సువర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-మైలవరం: ద్వారకాతిరుమల దేవస్థానంలో చైర్మన్ ఎస్.వి సుధాకర్ రావు ఆధ్వర్యంలో శ్రీకష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పుష్కరించుకొని సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం వారిచే భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 110 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ ఫస్ట్ వయసు గవర్నర్ లయన్ ఆంజనేయులు, ఫస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ ఎస్ వి ఎన్ నివత్తారావు, జోన్ చైర్పర్సన్ జాస్తి వెంకటేశ్వరరావు లు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా శంకరాచారి, లీలా రాధిక, రత్నకుమారిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: లయన్స్ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ దేవినేని కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం కొండపల్లి లోని రవీంద్ర భారతి స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గౌరవ అతిథిగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు హాజరయ్యారు. జన్మదినాన్ని పురస్కరించుకుని వద్ధులకు వస్త్రములు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ద్వారా దేవినేని కిషోర్ కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.